క్లుప్తంగా

సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయానికి గంట సమర్పణ


కంచుగంట సమర్పిస్తున్న దృశ్యం

ఆకివీడు: స్థానిక ఆనాల చెరువు గట్టుపై పునరి ్నర్మితమవుతున్న వల్లీ దేవ సమేత సుబ్రహ్మణ్యే శ్వరస్వామి ఆలయానికి కంచు గంటను మోటిపల్లి సూర్యనారాయణ శనివారం సమరి ్పంచారు. సుమారు 600 ఏళ్ల నాటి పురాతన ఆలయాన్ని భక్తుల ఆర్థిక సహకారంతో అత్యం త వైభవంగా నిర్మిస్తున్నారు. నూతన ఆలయం లో రూ. 23 వేల వ్యయంతో కంచు గంటను ఆయన ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధి జం పన సుబ్రహ్మణ్యరాజు(జేఎస్సార్)కు అంద జేశారు. కార్యక్రమంలో కిమిడి నాగరాజు, పెద్దిరాజు పాల్గొన్నారు.

21న ఎక్సైజ్ వాహనాల వేలం


వేలం వేయనున్న వాహనాలు

సాక్షి,భీమవరం: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ ఎక్సైజ్ నేరాల్లో సీజ్ చేసిన 4 ద్వి చక్ర వాహనాలను భీమవరం స్పెషల్ ఎన్ఫో ర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో 21న బహిరంగ వేలం వేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ వీవీ వీఎస్ఎన్ వర్మ తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పాటదారులు తాము పాడుకున్న ధరకు అదనంగా 18 శాతం జీఎస్టీని చెల్లించాలని, సొమ్ము మొత్తం అదే రోజు ప్రభుత్వానికి చలానా రూపంలో జమ చేయాలని సూచించారు.

కోడిపందేల స్థావరంపై దాడి

మొగల్తూరు: మండలంలోని రామన్నపాలెం గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్న స్థావరంపై శనివారం మొగల్తూరు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఒక కోడి పుంజును, రూ.2150 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ రాజేందర్ తెలిపారు.

పెనుమర్రులో..

యలమంచిలి: మండలంలోని పెనుమర్రు గ్రామ శివారున వరి చేలగట్ల వద్ద కోడి పం దేలు వేస్తున్నారనే సమాచారంపై శనివారం పోలీసులు దాడి చేశారు. కోడి పందేలు వేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.9300 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, మూడు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ ఆర్.కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి లోపు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల్లోని రైతులు ఈ నెల 20వ తేదీ లోపు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని వ్యవసాయ ఉప సంచాల కుడు పి.మురళీకృష్ణ సూచించారు. శనివారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాడేపల్లి గూడెం మండలంలో 78 శాతం, పెంటపాడు మండలంలో 82 శాతం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయిందన్నారు. త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. కొత్తూరు, ఆరుగొలను గ్రామాల్లో జరుగుతున్న ఈ-కేవైసీ ప్రక్రియను మండల వ్యవసా యాధికారి ఆర్ఎస్.ప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతరావు, ఎమ్పీటీసీ నార్ని శంకరరావు, రైతు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన


క్షయవ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

పోడూరు: క్షయవ్యాధిని అశ్రద్ధ చేస్తే ప్రాణాం తకంగా మారుతుందని హెల్త్ సూపర్‌వైజర్ జయమణి హెచ్చరించారు. పెనుమదం గ్రామంలో శనివారం క్షయవ్యాధిపట్ల అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జయమణి మాట్లాడుతూ 2 వారాల పాటు దగ్గు, దగ్గినపుడు కళ్లెతో పాటు రక్తపు చారలు కనిపించడం, జ్వరం, ఆకలి తగ్గ డం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే క్షయవ్యాధి కావచ్చనీ, కాబట్టి ఈ లక్షణాలు కనిపించినపుడు ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుం డా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఒకవేళ క్షయవ్యాధి నిర్ధారణ అయితే ఏ మాత్రం ఆందోళన చెందవద్దనీ, కొద్దిరోజుల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయవ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుబ్బాయమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, హెల్త్ అసిస్టెంట్ వై.శ్రీధర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదవాడి మనస్సు తెలిసిన మారాజు సర్రాజు

- ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం
- ఉండి టీడీపీ కంచుకోటను బద్దలుకొట్టిన ఘనుడు
- ఎమ్మెల్యేగా ఉండిలో సుస్థిరాభివృద్ధి


అశ్రునయనాల మధ్య సాగుతున్న సర్రాజు అంతిమ యాత్ర


సర్రాజు పార్థీవదేహంపై కప్పేందుకు జాతీయ జెండా తీసుకువస్తున్న పోలీసులు


ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో పాతపాటి సర్రాజు (ఫైల్)


దివంగత నేత వైఎస్.రాజశేఖరరెడ్డి పాదయాత్రలో పాతపాటి సర్రాజు(ఫైల్)

ఆకివీడు: ఆయనకు గంజి నీళ్లు తెలుసు, ఫోర్డ్ కారు తెలుసు. సామాన్య రైతుగా జీవనం సాగించిన మాజీ ఎమ్మెల్యే, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు పేదల మనస్సు తెలిసిన మహా నుభావుడుగా నిలిచారు. శుక్రవారం అర్ధరాత్రి గుం డెపోటుతో ఆకస్మిక మరణం పొందిన ఆయన ఇక లేరన్న సంగతిని ఉండి నియోజకవర్గ ప్రజలు జీర్ణిం చుకోలేకపోతున్నారు. ఆయన పార్థవదేహం వద్ద గుండెలవిసేలా రోధించారు. సామాన్య రైతు కుటుం బంలో పాతపాటి శ్రీరామరాజు, అచ్చాయమ్మ దం పతులకు 1951లో కాళ్ల మండలం జక్కరం గ్రామం లో రెండవ సంతానంగా సర్రాజు జన్మించారు. రైతు బిడ్డగా పలుగు, పారే ఆయనకు అక్షరాభ్యాసాన్ని అందించాయి. నాగలి పట్టి పంట చేలనుసాగు చేసిన విధంగానే, ఓటు హక్కుతోనే ఆయన రాజకీయ ఓం నామాలు నేర్చుకున్నారు. 1987లోనే సర్రాజు రాజ కీయ ఆరంగ్రేటం చేసి, కాంగ్రెస్ పార్టీకి సేవలందిం చారు. రైతు నాయకుడుగా 1990లో జరిగిన సొసైటీ ఎన్నికల్లో కోపల్లె సొసైటీ చైర్మన్ పదవి ఆయన్ని వరించింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రగ తికి సర్రాజు చేసిన కృషి ఎనలేనిది. భీమవరం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌గా పనిచేశారు. 2004లో జరిగిన ఎన్నికల్లో ఉండి నియోజకర్గంలోని టీడీపీ కంచుకోటను ఆయన బద్దలుకొట్టి ఒకే ఒక్కడుగా నిలిచారు. తరువాత కాంగ్రెస్ పార్టీలో, వైఎస్సార్ సీపీలో చేరి తనదైన శైలిలో విశిష్ట సేవల్ని సర్రాజు అందజేశారు. పార్టీ బాగుంటేనే మనం బాగుంటామని కార్యకర్తలకు నిత్యం బోధించేవారు. తరువాత ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పోటీ చేసి తక్కువ మెజార్టీతో ఓడిపోయారు. వైఎస్సార్ సీపీ విజయానికి ఆయన చేసిన కృషి అజరామరణం. సర్రాజు సేవల్ని గుర్తించిన సీఎం జగన్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కేటాయించారు. ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తీసుకురావడం ఆయన నైజంగా మిగిలింది.

అభివృద్ధి ప్రదాత

ఎమ్మెల్యేగా మూడు దశాబ్దాల కాలంలో నియోజకర్గం లో జరగని అభివృద్ధిని ఐదేళ్లలో సర్రాజు చేసి చూపిం చారు. నియోజకవర్గం అభివృద్ధికి రేయింబవళ్లు కృషి చేసి, రూ. 900 కోట్లతో అభివృద్ధి కార్యక్రామాల్ని పూర్తి చేశారు. మూడు దశాబ్దాల క్రితం వరకూ ఏర్పడని రోడ్లను గుర్తించి అభివృద్ధి చేశారు. గ్రామా లను అనుసంధానం చేస్తూ వంతెనలను నిర్మించారు. పేదోడికి రూ.1000లకే కుళాయి కనెక్షన్లు వేలాదిగా ఇప్పించారు. ఆకివీడు మండలం కుప్పనపూడిలోని తాళ్లకోడులో 74 ఎకరాల భూమితో పాటు ప్రతీ గ్రామంలో మొత్తం 150 ఎకరాలకు పైగా సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలకు పంపిణీ చేశారు. నియోజకవ ర్గంలోని అధిక శాతం మంది ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారని అప్పటి సీఎం వైఎస్.రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా 30 కోట్లతో పైప్‌లైన్ నిర్మాణానికి భూమి పూజ చేయించి, నిర్మాణ పనుల్ని సర్రాజు పూర్తి చేయించారు.

వైఎస్సార్ కుటుంబంతో అనుబంధం

రాష్ట్ర ప్రజల సమస్యల్ని తెలుసుకునేందుకు దివం గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తలపెట్టిన పాదయాత్రలో పాతపాటి సర్రాజు తనదైన ముద్ర వేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో వైఎస్సార్ వెంటే నడిచారు. ఆ తరువాత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సర్రాజు విజయం సాధించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ఆయన వెంట నడిచారు. అడు గులో అడుగు వేసి జగనన్నకు అండగా నిలిచారు. నీ రుణం తీర్చుకోలేనన్నా అంటూ జగన్ పలుసార్లు సర్రాజును సంబోధించారు. జగన్ ప్రభుత్వంలో మంచి పదవి వస్తుందని భావించిన సర్రాజుకు క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పదవినిచ్చారు.

పలకరింపుతో పేదల పులకరింపు

సర్రాజు కనిపిస్తే పేద ప్రజలు పులకరించిపోతారు. ప్రతి వ్యక్తిని పేరు పెట్టి పిలిచి పలకరిచే మనస్తత్వం. బాగా చనువు, పరిచయం ఉన్న వ్యక్తుల భుజంపై చేతితో చరిసి మరీ పలకరించడం ఆయన నైజం. అగ్ని ప్రమాదాల్లో సర్వం కోల్పోయిన వారి కుటుంబాల్ని పలకరించి, ఆర్థిక సహాయంతో పాటు భోజనవసతి, దుస్తులు, సామగ్రి అందజేసేవారు. పేద పిల్లల చదు వులకు, గ్రంథాలయాలు, విగ్రహాల ఏర్పాటుకు ఆయన అధికంగా విరాళాలు అందజేసేవారు. ఎమ్మెల్యేగా పనిచేసిన రోజుల్లో పేదవాడు ఇల్లు కట్టుకుంటే రూ. 20 వేలు ఆర్థిక సహాయం, 20 బస్తాల సిమెంట్, ఇసుక ఉచితంగా అందజేశారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పేద క్షత్రియులకు సర్రాజు ఆర్థిక సహాయం అందజేశారు. వారి అభివృద్ధికి తన వంతు కృషి చేశారు.

ఆత్మీయ నేతకు ఘన నివాళి


మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు పార్థీవ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఆకివీడు వైఎస్సార్ సీపీ నాయకులు

ఆకివీడు/పాలకోడేరు: క్షత్రియ కార్పొరేషన్ చైర్మ న్, మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు ఆకస్మిక మరణానికి చింతిస్తూ పలువురు నాయకులు, అభి మానులు ఆయన పార్థవ దేహం వద్ద శనివారం శ్రద్ధాంజలి ఘటించారు. భీమవరంలోని ఆదర్శన గర్‌లోని ఆయన నివాసం వద్దకు చేరుకుని ఆయన పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ నాయ కులు కనుమూరి అబ్బాయిరాజు, జెడ్పీటీసీ యం డగండి శ్రీను, చుండూరి వెంకట్రావు, నగర పం చాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, మండల వైఎస్సార్ సీపీ నాయకులు జగ్గరోతు విజయ్‌కు మార్, మేకా పార్వతి, కేశిరెడ్డి మురళీ, ధనరాజు, మోటుపల్లి గంగాధరరావు, నంద్యాల సీతారా మయ్య, గుండా సుందరరామనాయుడు, ఎండీ. మస్తాన్‌వలీ, జామి శ్రీనివాస్, అంబటి రమేష్, మన్నే పోతరాజు మోరా జ్యోతి శ్రీనివాసరెడ్డి, ఎం డీ. జక్కీ, గేదల అప్పారావు ఉన్నారు. అలాగే పాల కోడేరు ఎంపీపీ అధ్యక్షుడు భూపతిరాజు చంటిరా జు, కొత్తపల్లి కాశీవిశ్వనాథరాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు,వైస్ ఎంపీపీ సోడదాసి నరేష్, ఇంజేటి మరియమ్మ, చింతపల్లి వెంకట నారాయణ, కడలి నాగేశ్వరి, జంగం సూరిబాబు, పెన్మత్స శ్రీనివాసరాజు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు స్వర్ణలత , జాన్ రిచి కీట్స్, కలి దిండి బుజ్జి , కటిక శ్రీదేవి తదితరులు సంతాపం తెలిపారు. ఉండి నాయకులు జెడ్పీటీసీ సభ్యు రాలు రణస్తుల కనకదుర్గ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు,రాష్ట్ర డైరెక్టర్‌లు గులిపల్లి అచ్చారావు, కొత్రపాటి అనిత, వైస్ ఎంపీపీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు.

ఒత్తిడిని తట్టుకోగల శక్తి ధ్యానమే


మాట్లాడుతున్న ఆత్మానందమయి అమ్మ

సాక్షి, భీమవరం: ఒత్తిడిని తట్టుకోగల శక్తి, నైపుణ్యం, మానసిక ప్రశాంత తను కలుగజేసే ప్రక్రియ ఒక్క ధ్యాన మేనని ఆధ్యాత్మిక గురువు ఆత్మానంద మయి అమ్మ అన్నారు. మహా శివరాత్రి సందర్భం గా భీమవరం వివిఎస్ గార్డెన్స్ లో దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ పౌండేషన్, అంతర్జాతీయ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ధ్యాన, మహరు ద్రం,లింగోద్భవ ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక, భావపూర్ణ, సామాజిక, ఆధ్యాత్మిక స్వస్థతను సాధించవచ్చునని, యోగ అంతర చైతన్యాన్ని, ఉత్సాహాన్ని, ప్రేరణను, అందించటంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు. ఒత్తిడిని నివారించి సామర్థ్యాన్ని నేర్పును పెంపొందిస్తుందని, ప్రతి ఒక్కరూ ఎంతో సులభంగా సాధన చేసే మహత్తర ప్రక్రియ యోగా అని అన్నారు. కార్యక్రమంలో విష్ణు కళాశాల చైర్మన్ కెవి రాజు, పౌండేషన్ ప్రెసిడెంట్ ఎస్ ప్రశాంతి, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ శ్రుతి కీర్తి, విజయల క్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రుణాలను వినియోగించుకోవాలి


పెనుమంచిలిలో డ్వాక్రా సంఘాలకు రుణాల చెక్కును అందిస్తున్న బ్యాంక్ అధికారులు

పెనుగొండ: పంటలకు, వ్యాపారాలకు ఇతర రుణా లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాడేపల్లిగూడెం రీజనల్ మేనేజరు బి రాజశేఖర్ అన్నారు. శనివారం పెనుమంచిలిలో ఆచంట ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో రైతు, ఖాతాదారుల ఆత్మీయ సదస్సులో పాల్గొన్నారు. డ్వాక్రా గ్రూపులకు రూ.3 కోట్లు రుణ చెక్కును అం దించారు. మారుమూల గ్రామాలకు సైతం బ్యాంక్ సేవలను విస్తృతం చేశామన్నారు. ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యంగా ఎస్‌బీఐ ముందుకు సాగుతుంద న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గణేశుల శేషవేణి, మండల వ్యవసాయాధికారి కే రాజశేఖర్, వెలుగు ఏపీఎం సతీష్, బీఎం ఎల్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు


స్వామి వారి సన్నిధిలో శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజు


కాళ్ల శివాలయంలో బారులు తీరిన భక్తులు

- పంచారామక్షేత్రానికి పోటెత్తిన భక్తులు
- స్వామివారికి నిర్విరామంగా అభిషేకాలు

భీమవరం(ప్రకాశం చౌక్): శివరాత్రి సందర్భంగా శనివారం భీమవరం పంచారామక్షేత్రం శ్రీ ఉమాసోమేశ్వరజనార్ధన స్వామి వారి దేవస్థానం(సోమరామం), శ్రీభీమేశ్వరస్వామి వారి దేవస్థానంతో పాటు పట్టణంలో పలు శైవక్షేత్రాలు భక్తుల శివనామస్మరణతో మారుమోగాయి. పం చారామక్షేత్రం శ్రీఉమాసోమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కం దుకూరి సోంబాబు, చేకూరి రామకృష్ణ ఆద్వర్యంలో అర్చకులు స్వామి వారికి సోమవారం తెల్లవారి జాము నుం చి ప్రత్యేక రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. శ్రీఉమాసోమేశ్వర స్వామి వారిని శాసనమం డలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు దర్శించుకున్నారు. అలాగే ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా శ్రీఉమాసోమేశ్వరస్వామి వారి దర్శించుకున్నారు. అనం తరం ఎమ్మెల్యే దంపతులు, గ్రంధి రవితేజ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తి సోని, దేవదాయ శాఖ ఆర్‌జేసి సురేష్‌బాబు, డీసీ జయరాజు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డీసీ జయరాజు పంచారామక్షేత్రం గర్భగుడిలోకి బయట అర్చకులు రావడంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈఓ అరుణ్‌కుమార్‌ను ఆదేశిం చారు. దేవస్థాన చైర్మన్ కోడే విజయలక్ష్మి, ధర్మకర్తలు నాచు శ్రీవల్లి, కోయ్య తాతాజీ, నల్లం రఘుబాబు, తాణాల రామకృష్ణ, కుర్మదాసు సత్యశ్రీనివాస్,చెల్లబోయిన సూర్యప్రకాష్, సోమదుల లీలా ఈశ్వరీ, లక్కు త్రిమూర్తులు, శ్రీభీమేశ్వరస్వామి వారి దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాళ్లలో..

కాళ్ల: మహాశివరాత్రి పురస్కరించుకుని శనివారం మండలం లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. పెదఅమిరం, సీసలి, కలవపూడి, కాళ్ల, కాళ్లకూరు, కోపల్లె, వేంపాడు, ఏలూరుపాడు, బొండాడ గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కోలనపల్లి, కలవపూడి గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పలు ఆలయాల్లో భక్తుల సహకారంతో అన్నసమారాధనలు నిర్వహించారు

ఉండిలో..

ఉండి: శివరాత్రి పర్వదినాన్ని మండల వ్యాప్తంగా భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఉండి, కలిసిపూడి, ఎన్నార్పీ అగ్రహారం, ఉప్పులూరు, మహదేవపట్నం, యం డగండి తదితర గ్రామాల్లో శివరాత్రి పండుగను కన్నుల పం డుగలా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, విశేషార్చన, నిత్య హోమం,బలిహరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: మండలంలోని పాలకోడేరు, విస్సాకోడేరు, మోగల్లు, వేంద్ర తదితర గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మారుగాయి. శనివారం తెల్లవారుజాము నుంచి ఆలయాలకు భక్తులు రద్దీ పెరగడంతో ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. శృంగవృక్షంలోని శ్రీ ఉమా మల్లేశ్వర స్వామి దేవస్థానానికి 500 ఏళ్ల చరిత్ర ఉండటంతో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. సర్పంచ్ జంగం సూరిబాబు, ఉప సర్పంచ్ కలిదిండి ఆనందరాజు, ఆలయ కమిటీ మాజీ సభ్యులు మీగడ నాగేశ్వరరావు, తోట సత్యనారాయణ, పూడివలస సత్యనారాయణ, బొక్కా ప్రసాద్, రేలంగి కృష్ణమూర్తి ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే గరగపర్రులోని శ్రీ నాగముని, బాలయోగి ఆలయ ప్రాంతాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా సుమారు 8 వేల మందికి అన్న సమారాధన చేశారు.

భీమవరం మండలంలో..

భీమవరం అర్బన్ : మహా శివరాత్రిని పురస్కరించుకుని శనివారం మండలంలో శివాలయాలన్నీ భక్తులతో శివనామస్మరణలతో మార్మోగిపోయాయి. యనమదుర్రులో ఎంతో పురాతన ప్రాశస్త్యం కలిగిన శ్రీ పార్వతి సమేత శక్తీశ్వరస్వామి దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల సత్యనారాయణ, కొండమంచిలి తమ్మిరాజులు శక్తీశ్వరస్వామికి సహస్రనామార్చన, పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహికంగా విఘ్నేశ్వర, శని, గౌరి పూజ, వరలక్ష్మి , లక్ష్మీ పూజ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 30 వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరిం చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కర్ శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ పనసకర్ల మురళీకృష్ణ, తులా రాం బాబు, యడ్లపల్లి లక్ష్మణస్వామి, బూరాబత్తుల సిరి లక్ష్మి, కం తేటి మొగళ్లమ్మ ఏర్పాట్లు పర్యవేక్షించారు. దిరుసుమర్రులోని స్వయంభూ శ్రీ గంగా భ్రమరాంభిక సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సం దర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ బంగారురాజు, కలిదిండి పేరరాజు, మైగాపుల గంగారామ్ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

శివునికి తైలాభిషేకాలు


ఆకివీడులో పుట్టమట్టితో తయారుచేసిన శివలింగానికి తైలాభిషేకం చేస్తున్న దృశ్యం

ఆకివీడు: మహాశివ రాత్రి సందర్భంగా పలు శివాలయాలు శివనామ స్మరణతో హోరెత్తాయి. శనివారం స్థానిక రాజ రాజేశ్వరి సహిత మార్కండేయేశ్వర స్వామి ఆలయంలో లక్ష రుద్రాక్షలతో తయారుచేసిన లింగానికి పంచామృ తాలతో నింపిన 1008 కలశాలతో కన్యలు, సువాసినిలు అభిషేకాలు చేశారు. పుట్టమన్ను పాదరసంతో ఇజ్యోప పాసుపతం అభిషేకం, లక్ష దీపార్చన, లక్ష బిళ్వార్చన, కుంకుమార్చన, సౌందర్యలహరి, శివానందల హరి పారాయణం కార్యక్రమాల్ని ఆలయ కమిటీ చైర్మన్ గొంట్లా గణపతి, కార్యదర్శి కాకర్ల రాజరాజేశ్వరి చెప్పారు. అర్ధరాత్రి అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయం వద్ద అఖండ అన్నసమారాధనకు సుమారు 4,500మంది భక్తులు హాజరయ్యారు. పిల్లలమర్ అగ్రహారంలోని వేంకట లింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాలిపేటలోని శివాలయంలో స్వామికి పట్టువస్త్రాల్ని సీనియర్ నాయకులు కనుమూరి అబ్బాయిరాజు అందించారు. పెదకాపవరంలోని కుసుమేశ్వరస్వామి వారి ఆలయంలో అభిషేకాలు చేశారు.


శృంగవృక్షంలో ఉమా మల్లేశ్వర స్వామి దేవస్థానం స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


కలిసిపూడిలో దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు


యనమదుర్రులో శక్తీశ్వరస్వామి అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా శనిత్రయోదశి పూజలు

పెంటపాడు: మహాశివరాత్రి, శనిత్రయోదశి పురస్కరించుకొని ఉభయగోదావరి జిల్లాలో ఏకైక శనీశ్వర ఆలయంగా వెలుగొందుతున్న వల్లూరుపల్లి మందేశ్వరుడు(శనైశ్చరుడు) ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. భారీ సంఖ్యలో మందేశ్వరుని తైలాభిషేకం జరిగింది. సుమారు 600 మందికి పైగా భక్తులు శనిదోషనివారణ పూజలు చేయించుకొన్నారు. ఆలయ ఈవో చీమలకొం డ సాయి, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కర్నాటక బ్యాంకు 100వ వార్షికోత్సవం

తణుకు: కర్నాటక బ్యాంకు 100వ వార్షికోత్సవ వేడుకలను తణుకులోని స్థానిక వేల్పూరు రోడ్డులోని బ్యాంకు శాఖలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తేజ సీఫుడ్స్, బెజవాడ లైట్ హౌస్ అధినేత బెజవాడ సూర్య, వేదనిధి బ్యాం కు చైర్మన్ వివేకానంద స్వామి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిం చారు. బ్రాంచి మేనేజర్ గణేష్ గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కె.ఎస్.జ్యూయలరీ అధినేత సోమేశ్వరరావు, న్యాయవాది విద్యాలంకార్, మన్యం అప్పారావు, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.